మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :144 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 21-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## కష్టమే కానీ.. అసాధ్యం అయితే కాదు..




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలనేదే లక్ష్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సాధ్యం కావాలంటే 600 బిలియన్ డాలర్ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి కావాలన్నారు. కష్టమే అయినా.. అసాధ్యం మాత్రం కాదంటూ పేర్కొన్నారు. దేశంలోని నగరాలతో కాదు న్యూయార్క్, ప్యారిస్ లాంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలంటూ రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్? గచ్చిబౌలిలోని ఇండియన్? స్కూల్? ఆఫ్? బిజినెస్? నాయకత్వ శిఖరాగ్ర సదస్సు %-% 2024లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం పలు సూచనలు చేశారు. త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులు కాలేమంటూ పేర్కొన్నారు. మంచి లీడర్? అవ్వాలంటే త్యాగం చేసే గుణం, ధైర్యంతో ముందుకెళ్లే తత్వం ఉండాలన్నారు.గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్? సింగ్?, పీవీ నరసింహారావు సహా ఎంతో మంది నాయకులు మనందరికీ ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఐఎస్?బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు అని చెప్పారు. హైదరాబాద్? నగరాన్ని 600 మిలియన్? సిటీగా మార్చేందుకు అంతా సహకారం అందించాలని కోరారు. ప్రజలతో మమేకమైతే ఏదైనా సాధించవచ్చని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం కార్పొరేట్? కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు కానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్?ను మాత్రం అందిస్తుందని చెప్పారు. ఒలింపిక్స్?లో అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## రైతు భరోసాకు ఎగనామం పెట్టారు.



**నమస్తే హైదరాబాద్ :** ఖరీఫ్‌లో రైతు భరోసా ఇవ్వలేమన్న ప్రభుత్వ ప్రకటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో హోరెత్తించింది బీఆర్ఎస్ పార్టీ. అన్నదాతలతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలకు దిగింది. అన్ని మండలకేంద్రాల్లో జరిగిన ఆందోళనల్లో మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లాలో కేటీఆర్, కరీంనగర్ జిల్లాలో హరీశ్‌రావు నిరసనకు దిగారు. రైతు భరోసాకు ఎగనామం పెట్టారంటూ కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్, హరీష్ రావు ఫైర్ ఫైర్ అయ్యారు.రంగారెడ్డిలో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుబంధు కూడా ఇవ్వలేమని రేవంత్ సర్కార్ చేతులెత్తేసిందంటూ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు ఇచ్చామని.. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు భరోసాకు ఎగనామం పెట్టిందంటూ మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నయవంచక పాలన కొనసాగుతోందంటూ హరీష్ రావు విమర్శించారు. గ్యారెంటీల పేరిట గారడీలు చేశారన్నారు. రైతు బంధు ఇచ్చేదాక కాంగ్రెస్ నేతలను ఉరికించాలన్నారు. సీఎం ముమ్మాటికీ రైతు వ్యతిరేకి అని విమర్శించారు హరీష్‌రావు..ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, మెదక్ జిల్లాల్లో ప్రధాన రహదారులపై గులాబీ నేతలు ధర్నాకు దిగారు. సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. రైతు భరోసా హామీ అమలు చేయాలంటూ నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఆందోళనలు కొనసాగాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు బీఆర్ఎస్ నేతలు. బీఆర్ఎస్ హయాంలో నాట్లు వేసేప్పుడే రైతు బంధు డబ్బులు పడేవన్నారు కేటీఆర్. ఇప్పుడు కోతలు ముగిసినా రైతు భరోసా ఇవ్వడంలేదన్నారు.

## రాజకీయ వారసత్వం లేని యువతకు ప్రధాని మోదీ పిలుపు



**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ(ఎస్పీ)లపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకపడ్డారు. ఆ రెండు పార్టీలు వారసత్వ రాజకీయాలకు (నెపోటిజం) పాల్పడుతున్నాయని ధ్వజమెత్తారు. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రూ.6,700 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రధాని మోదీ.. ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. వారణాసి అభివృద్ధిని పక్కనపెట్టి ఆ రెండు పార్టీలు వారసత్వ రాజకీయాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. రాజకీయ వారసత్వం లేని యువకులు రాజకీయాల్లోకి రావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఉంటూ వారు దేశాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.వారసత్వ రాజకీయాల కారణంగా దేశ యువతకు తీరని నష్టం కలిగిందని ప్రధాని మోదీ ఆరోపించారు. పదేళ్ల క్రితం వరకు వారణాసి అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. యూపీ, ఢిల్లీలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఎస్పీ వారణాసిని ఎందుకు పట్టించుకోలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్తులోనూ వారణాసి అభివృద్ధికి కాంగ్రెస్, ఎస్పీలు ప్రాధాన్యత ఇవ్వబోవని అన్నారు.సబ్‌కా వికాస్ లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వాన్ని నడుపుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు వసతులు పెంచేందుకు దేశంలో కొత్త రహదారులు, రైల్వే ట్రాక్‌లు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నట్లు గుర్తుచేశారు. పట్టణాభివృద్ధి అంటే వారణాసి గుర్తుకు వచ్చేలా.. ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## హెల్త్‌కేర్ హబ్‌గా ప్రసిద్ధి చెందుతోన్న కాశీ..



**నమస్తే హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటిస్తున్నారు. అక్కడ శంకర కంటి ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి వారణాసి సహా ఈ ప్రాంతం సమీపంలోని అనేక మంది ప్రజల జీవితాల్లోని చీకటిని తొలగించి.. వారిని వెలుగులోకి తీసుకువెళుతుందని అన్నారు. ఈ ఆసుపత్రి వృద్ధులకు కూడా సేవలందిస్తుంది. పిల్లలకు కూడా వెలుగునిస్తుంది. ఈ ఆస్పత్రిలో భారీ సంఖ్యలో పేదలకు ఉచితంగా వైద్యం అందించనుంది. ఈ ఆసుపత్రి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను తీసుకొచ్చింది.కాశీ ఎప్పటి నుంచో మతం, సంస్కృతికి రాజధానిగా గుర్తింపు పొందిందని ప్రధాని మోడీ అన్నారు. ఇప్పుడు కాశీ ఉత్తరప్రదేశ్ , పూర్వాంచల్ లకు ఒక పెద్ద ఆరోగ్య కేంద్రంగా ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా కూడా ప్రసిద్ధి చెందింది. కాశీ ప్రాచీన కాలం నుంచి మతం, సంస్కృతికి సంబంధించిన రాజధానిగా గుర్తించబడింది. ఇప్పుడు కాశీ ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్ లకు ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా కూడా ప్రసిద్ధి చెందింది.

2లో

## కూల్చివేతలపై 'హైడ్రా' కీలక ప్రకటన




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీయడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మూలాలను అస్థిరం చేయడానికి బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. శనివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలు, నాలాలను కబ్జా చేసినవారికి 'హైడ్రా' ఒక భూతం లాంటిదన్నారు. వారి పట్ల ఒక హైడ్రా అంకుశంలాగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.హైడ్రాపై కొందరు పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవనం వేర్వేరు అంశాలని అన్నారు. ఇప్పటివరకు మూసీ పరిసరాల్లో కూల్చివేతలే జరగలేదని, హైడ్రా అటువైపు వెళ్ళనే లేదని అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు తమ ఫామ్ హౌజ్‌లను కాపాడుకోడానికే పేదలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం

2లో

## జీవో 29ని రద్దు చేయండి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబరు 20 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన 29 జీవోను ఉ

2లో

## నేడు సుప్రీంలో 'గ్రూప్-1' కేసు విచారణ

**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, అక్టోబర్ 20 తెలంగాణలో గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని, జీవో -29 రద్దు చేయాలని కోరుతూ పోగుల రాంబాబు అనే అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేపీ పార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టనుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో వల్ల తాము నష్టపోతున్నామని ఈ నెల 17న రాంబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరపాలని పిటిషనర్ తరఫున న్యాయవాది మోహిత్ రావు ఈనెల 18న ధర్మాసనాన్ని అభ్యర్థించారు. దీనిపై తక్షణమే విచారించలేమని సోమవారం విచారణ చేపడతామని సీజేఐ స్పష్టం చేశారు. అయితే సోమవారమే తెలంగాణలో గ్రూప్ -1 పరీక్ష ఉండడం గమనార్హం.

# హెల్త్‌కేర్ హబ్‌గా ప్రసిద్ధి చెందుతోన్న కాశీ..

కార్తీక మాసంలో కాశీ ప్రయాణం

కార్తీక మాసాన్ని పవిత్ర మాసంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో కాశీకి రావడం పుణ్యం దక్కుతుందని నమ్మకం. ఈ పవిత్ర క్షేత్రంలో కాశీవాసులు ఉండటమే కాదు, సాధువులకు, పరోపకుల ఆవాసం కూడా. ఇంతకంటే ఆనందకరమైన సంఘటన ఏముంటుంది.. ఇప్పుడు తనకు అత్యంత పూజ్యమైన శంకరాచార్య గారి దర్శనం, ప్రసాదం , ఆశీస్సులు పొందే భాగ్యం కలిగిందన్నారు ప్రధాని.

ఈ రోజు ఆరోగ్యానికి సంబంధించిన భారతదేశ వ్యూహంలో ఐదు స్తంభాలు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందులో మొదటి మూలస్తంభం నివారణ ఆరోగ్య సంరక్షణ అంటే వ్యాధి రాకముందే నివారణ. రెండవది సకాలంలో వ్యాధి నిర్ధారణ, మూడవది ఉచిత చికిత్స లేదా తక్కువ ధరలో చికిత్స, మంచి మందులు. నాల్గవది చిన్న పట్టణాలలో మంచి వైద్యం అందించడం, వైద్యుల కొరతను అధిగమించడం .. ఐదవది ఆరోగ్య సంరక్షణలో సాంకేతికతను విస్తరించడమని చెప్పారు.

సిగ్రాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ 6700 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇందులో 23 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల్లో రూ.3,200 కోట్ల కంటే ఎక్కువ విలువైన 16 అభివృద్ధి ప్రాజెక్టులు వారణాసికి సంబంధించినవే కావడం విశేషం. దాదాపు రూ. 2870 కోట్లతో వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వే విస్తరణ, కొత్త టెర్మినల్ భవనం, అనుబంధ పనులకు కూడా ప్రధాన మంత్రి మోడీ శంకుస్థాపన చేశారు.

# జీవో 29ని రద్దు చేయండి..

పసంహరించుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్.. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రూప్–1 పరీక్షను వెంటనే రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కొనసాగింపుపైనా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. గ్రూప్–1 అభ్యర్థులు పడుతున్న తీవ్రమైన ఆందోళనకు ముగింపు పలకాలని విజప్తి చేశారు. ఈ మేరకు సంజయ్ ఆదివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రిజర్వేషన్లలో తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. దీని వల్ల 5,003 మంది రిజర్వ్‌డ్ క్యాటగిరీ అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. జీవో 29 వల్ల దాదాపు 30 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు మెయిన్స్ పరీక్షకు దూరమయ్యారని సంజయ్ వివరించారు. కాగా, తెలంగాణలో రిజర్వేషన్ల ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం తెచ్చిన జీవో 29 అందుకు సంకేతమని అన్నారు. ఓపెన్ క్యాటగిరీలో మెరిట్‌తో వచ్చే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యర్థులకు జీవో 29 వల్ల నష్టం జరుగుతుందని అన్నారు. ఆదివారం ఢిల్లీలోని తన నివాసంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు అశోక్‌నగర్ వచ్చి అరచేతిలో వైకుంఠం చూపించిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కూల్చివేతలపై 'హైడ్రా' కీలక ప్రకటన

చేశారు. చట్టబద్ధమైన నిర్మాణాల జోలికి వెళ్లకుండా హైడ్రాకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. తాజాగా సీఎం రేవంత్ కామెంట్స్, ఆదేశాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చట్టబద్ధమైన అనుమతులతో వెంచర్లు ఏర్పాటు చేసుకున్నవారు హైడ్రా కూల్చివేతలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చెరువులకు సమీపంలో అనుమతులు ఉన్నా.. నిర్మాణాలు కూల్చివేస్తారని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చెరువులకు సమీపంలో ఉన్న నిర్మాణాలకు అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే కూల్చివేయమని సీఎం చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

# షేక్ మహిరాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల రామకృష్ణ గౌడ్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీ కి చెందిన షేక్ మజర్ కుమార్తె షేక్ మహిరా జన్మదిన శుభసందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పాపకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా గణేష్, జి.రవి, శశి, మహేష్, రహ్మాన్, శివ ఇంతియాజ్, సంతోష్ బిరాదర్, వెంకటకృష్ణ, పండు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

– తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



నాగారం,నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 20) దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని,రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకాలు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాలేపు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, సుంకరి జనార్ధన్,ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, లక్ష్మి కాంత్,నాతి వీరమల్లు, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి,సోమన్న, వల్లాల భాను ప్రసాద్,ఆలకుంట్ల బాలకృష్ణ, శేఖర్ రెడ్డి,రావుల సత్తయ్య, అవిలయ్య, కరుణాకర్,యాట భాస్కర్,మందుల వెంకన్న, జంపాల రవి,తిగుల్ల సురేష్, పిఎసిఎస్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం రైతు భరోసా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 20) వర్షాకాలం రైతు భరోసా ఇవ్వాలని, ఎకరానికి 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. వర్షాకాలం రైతు భరోసా ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాగారం మండల కేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు వర్షాకాల రైతు భరోసా ఇవ్వాలని , ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు పరచడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెసిఆర్ హయాంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, మండల పార్టీ అధికార ప్రతినిధి చంద్రమౌళి, జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూర%శీ% వెంకన్న,దేవరకొండ మురళి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి నిరసన

ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన తుంగతుర్తి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 20: రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నిరసన కార్యక్రమం చేపట్టింది.ఇందులో భాగంగా ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న సర్కారు... నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన 10 నెలలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, చింతకుంట్ల మనోజ్, వెంకటేష్, గోపగాని శ్రీను, ఉప్పలయ్య, దశరథ, గుడిపాటి వీరయ్య, బొంకురి మల్లేష్, సాయి కిరణ్, యాకు నాయక్, మోహన్ లాల్, మధు,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నమస్తే హైదరాబాద్ : మండలకేంద్రంలో ఆదివారం ఎన్నికల సమయంలో రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాల పంటకు రైతు బందు ఇవ్వనందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు భువనగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, దేగల పాండు, అయిటిపాముల సత్యనారాయణ, మద్రి వెంకటేష్, ఎండి అఫ్రోజ్, కళ్లెం మారయ్య, ఆకుల వెంకన్న, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి,పబ్బు స్వామీ, పలుసం రాజు, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(M) మండల సిపిఎం పార్టీ నూతన కమిటీ కార్యదర్శిగా వేములు బిక్షం



## సిపిఎం పార్టీ ఆత్మకూరు(%వీ%) మండల 8వ మాసభ

నమస్తే హైదరాబాద్ :
మండల నూతన కమిటీ 7 మందితో నూతన కార్యదర్శిగా రెండోసారి వేముల బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ఆదివారం విలేకరులకు తెలిపారు. అనంతరం నూతన మండల కార్యదర్శిగా ఎన్నికైన వేముల బిక్షం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాది పెంచుకోవడానికి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన గ్రామ సభ్యులు నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ హామీల అమలుకై ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని అన్నారు.నూతన మండల కమిటీ సభ్యులుగా రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, గుణ బోయిన స్వామి, నాయిని కృష్ణారెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మహిళా కో ఆప్షన్ సంఘ పాక అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## యువజన నాయకుడు కోతి ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కోతి ప్రవీణ్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం వారికి శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఉన్నారు.

## వినూత్న పరిశోధనలతో నూతన ఉరవడికి నాంది పలకాలి...

### విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు.

నమస్తే హైదరాబాద్ :
ప్రతి విద్యార్థి ప్రపంచ దేశాలకు దీటుగా వినూత్న పరిశోధనలు జరిపి నూతన వరవడికి నాంది పలకాలని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కైరోస్ 2కె24 టెక్నికల్ ఫెస్ట్ శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ పాటలను వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసేందుకు కైరోస్ 2కే24 టెక్నికల్ ఫేస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థుల శాస్త్ర, సాంకేతిక పరిశోధనలు, ఆలోచనల నివృత్తికై సహచరులు, నిపుణులతో పంచుకునేందుకు ఈ వేదిక ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినూత్న భావనలను విజువలైజ్ చేసేందుకు గాను అత్యాధునిక ప్రాజెక్టులు, ఫోటో లైట్లను ప్రదర్శించారు. విద్యార్థుల తమ పరిజ్ఞానాన్ని థ్రిల్లింగ్ టెక్నికల్ క్విజ్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను సవాల్ చేసే కోడింగ్ పోటీలు, ఉత్తేజకరమైన,



సాహసోపేతమైన ట్రెజర్ హంట్, ఈ టెక్నికల్ ఈవెంట్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో, బకర్స్, ఇ గేమ్, క్లూ మైనింగ్ పోటీలలో పాల్గొని ప్రదర్శించి బహుమతులను గెలుచుకున్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డీ శాంతి, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం గొల్లపల్లిగ్రామ శివారులో జనగాం నుండి సూర్యాపేట జాతీయ రహదారిపై వెనకనుంచి ఆర్టీసీ బస్సును ఓవర్ టాక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనాన్ని టూవీలర్ ఢీకొనడంతో అక్కడేకక్కడే ఇద్దరు యువకులు మృతి చెందారు. ట్రాలీ వాహనంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను స్థానికులు 108 వాహనం లో జనగాం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసు విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నమస్తే హైదరాబాద్ :
ఘట్ కేసర్ పట్టణం లోని ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లోని తులిప్స్ గ్రాండ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, పోచిరెడ్డి, భద్రారెడ్డి, రమేష్, కృపానందం, లక్ష్మీనరసమ్మ, పూర్వవిద్యార్థులు పి.చంద్రశేఖర్, లంబ శ్రీనివాస్ యాదవ్, ఇంతియాజ్ అహ్మద్, వై.భాష, ఎన్.బాలరాజ్, ఎల్.చంద్రశేఖర్, బి. బాలరాజు, బి.మల్లేష్, జి.ప్రవీణ్ కుమార్, వై.రమేష్, డి.రవి, ఎస్.బుచ్చిరెడ్డి, బి. కృష్ణకుమార్, పి.సురేష్ కుమార్, పి.చంద్రశేఖర్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పాశం శశిరేఖ బుచ్చి యాదవ్ కుమార్తె వివాహ వేడుకలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, పిట్టల మల్లేష్,కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి,బండి సతీష్ గౌడ్,తుముకుంట్ల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి బీసీ జేఏసీ:....

నమస్తే హైదరాబాద్ :
ఈనెల మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది.ఆదివారం మిర్యాలగూడ బీసీ భవన్ లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన బీసీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ కోల సైదులు, మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, రాపోలు పరమేశ్, చిలుమరి కృష్ణయ్య, నాగార్జున చారి, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్, లు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీ లకు దక్కాలని,బీసీ లకు రాజ్యాధికారం దక్కాలని,చట్ట సభల్లో బీసీ లకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు ఈ కార్యక్రమం తో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని



మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదని అన్నారు. బీసీ లను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానే చూస్తున్నాయని అన్నారు బీసీ లకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.. వచ్చే నెల మూడవ తారీకు జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు,అన్ని కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పుప్పాల సత్యం సార్, దాసరాజు జయరాజు, బంటు కవిత, సత్యనారాయణ, నల్లగంతులు నాగభూషణం, పొదిల సైదులు, మహేష్ గౌడ్, మురళి యాదవ్, జూలకంటి సత్యం, నేతి సత్యనారాయణ, పున్న రాములు, ఈశ్వర చారి, చిలకల మురళి, చల్ల సోమలింగం, సైదులు, రాములు, సరిత, సైదమ్మ, దుర్గమ్మ, చెమట యాదయ్య, రజక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

# జీవో 317పై నివేదిక

హైదరాబాద్, అక్టోబరు 20 : కొత్త జోన్లకు అనుగుణంగా ఉద్యోగాలు, ఉద్యోగుల సర్దుబాటుకు సంబంధించిన జీవో నంబరు 317పై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ ఆధ్వర్యంలోని ఈ కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం కలిసి నివేదికను సీల్డు కవర్‌లో అందజేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జీవో నంబరు 317లోని సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 26న మంత్రి వర్గ ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి దామోదర అధ్యక్షతన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు, మేధావులతో చర్చలు జరిపింది. అలాగే, ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల అభ్యంతరాలు, వినతులు స్వీకరించింది. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# సినిమా



## అన్ స్టాపబుల్ సీజన్ 4 షూటింగ్ స్టార్ట్..



ఓటీటీ అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాక్ షో అన్?స్టాపబుల్ విత్ ఎన్బీకే. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో ఇప్పటికే ఈ షో మూడు సీజన్స్ సూపర్ హిట్ అయ్యాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలోని స్టార్ హీరోహీరోయిన్స్, డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ ఈషోకు విచ్చేసి తమ పర్సనల్ లైఫ్, కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇన్నాళ్లు వెండితెరపై మాస్ హీరోగా అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న బాలయ్య.. ఈ అన్?స్టాపబుల్ టాక్ షో ద్వారా హెూస్ట్?గా ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. బాలయ్య హెూస్టింగ్ చేస్తున్న ఈ అన్?స్టాపబుల్ టాక్ షోకు రోజు రోజుకు మరింత రెస్పాన్స్ వస్తుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు సీజన్ 4 కూడా స్టార్ట్ చేయబోతున్నారు. త్వరలోనే సీజన్ 4 ఆహా ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది. ఇదివరకు ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఇప్పటికే ఈ సీజన్ సరికొత్త ప్రోమోను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం అన్?స్టాపబుల్ సీజన్ 4 షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఈ షో మొదటి ఎపిసోడ్ కు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అతిథిగా వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ నెట్టింట వైరలవుతున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబును దగ్గరుండి ఆహ్వానించారు బాలయ్య. ఈ షో తొలి ఎపిసోడ్ ఆహాలో అక్టోబర్ 25న రాత్రి 8.30 గంటలకు స్ట్రీమింగ్ కానుంది. గతంలో ప్రతిపక్ష నేతగా ఈ టాక్ షోలో పాల్గొన్నారు చంద్రబాబు నాయుడు. తన వ్యక్తిగత, రాజకీయ జీవితానికి సంబంధించిన అనేక విషయాలను పంచుకున్నారు. ఆద్యంతం ఆసక్తిగా, సరదాగా సాగిన ఆ ఎపిసోడ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాలయ్యతో కలిసి అన్?స్టాపబుల్ టాక్ షోలో సందడి చేయబోతున్నారు. ఇప్పటికే విడుదలైన అన్?స్టాపబుల్ నాలుగో సీజన్ సరికొత్త ప్రోమో ఆకట్టుకుంటుంది. ఈసారి బాలయ్య బాబుని సూపర్ హీరోగా అభివర్ణిస్తూ చేసిన ప్రోమో అడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ దక్కించుకుంది. బాలయ్య ఎలా ఉండాలో.. సూపర్ హీరోగా ఎలా చూపించాలో యూనిట్ డిస్కషన్స్ చేస్తూ బాలయ్యను సూపర్ హీరోగా ఎలా మార్చారు అని ఒక్కోటిగా బాలయ్య సినిమాల బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తో ఆసక్తిగా చూపించారు.

## అధిక కొలెస్ట్రాల్ కాలేయ క్యాన్సర్‌కు కారణమా?



భారతదేశంలో కాలేయ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులు గతంలో కంటే ఇప్పుడు సర్వసాధారణమైపోతున్నాయి. కాలేయంలో క్యాన్సర్ కూడా ఉంది. చాలా సందర్భాలలో కాలేయ క్యాన్సర్ ఆలస్యంగా గుర్తించబడుతుంది. కాలేయ క్యాన్సర్‌లో అనేక రకాలు ఉన్నాయి. వీటిలో ఒకటి %వీ (ఎజజ%) అత్యంత సాధారణ రకం. ఈ క్యాన్సర్ ఫ్యాటీ లివర్ నుంచి మొదలవుతుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి చికిత్స చేయకుండా వదిలేస్తే, అది లివర్ సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. లివర్ సిర్రోసిస్ హెపాటోసెల్యులర్ కార్సినోమా లివర్ క్యాన్సర్‌కు దారి తీస్తుంది.కాలేయ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, క్రానిక్ హెపటైటిస్ లేదా ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నవారిలో హెపాటోసెల్లర్ కార్సినోమా అనేది కాలేయ క్యాన్సర్ అని నిపుణులు అంటున్నారు. చైనా లేదా ఆఫ్రికా వంటి ఇతర దేశాల కంటే భారతదేశంలో హెచ్‌సీసీ ప్రభావం తక్కువగా ఉంది. భారతదేశంలో హెచ్‌సిసి ప్రధానంగా హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) ఇన్‌ఫెక్షన్ వల్ల వస్తుంది. తర్వాత హెపటైటిస్ సి వస్తుంది. ఈ కాలేయ క్యాన్సర్ గురించి ప్రజలలో చాలా సమాచారం లేదు. దీని కారణంగా హెపాటోసెల్లర్ కార్సినోమా కాలేయ క్యాన్సర్ కేసులు చివరి దశలో కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో రోగి జీవితాన్ని కాపాడటం చాలా కష్టం అవుతుంది.ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని మణిపాల్ హాస్పిటల్‌లోని లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, రోబోటిక్ సర్జరీ విభాగంలో డాక్టర్ రాజీవ్ లోచన్ హెపాటోసెల్లర్ కార్సినోమా క్యాన్సర్ దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపించదని వివరించారు. హెపటైటిస్ బి లేదా సి ఇన్ఫెక్షన్ కాలేయాన్ని దెబ్బతీస్తుంది. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ %-% మెటబాలిజం-అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ (%హీూ-ూూణ) - ఎజజ% ప్రమాదాన్ని పెంచవచ్చు. ఊబకాయం, మధుమేహం (చక్కెర స్థాయి పెరగడం), అధిక కొలెస్ట్రాల్, కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన అంశాలు కూడా ఈ క్యాన్సర్‌కు కారణం కావచ్చు. కాలేయ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. అయితే, కణితి పెరిగేకొద్దీ అది కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, వాంతులు వంటి లక్షణాలను కలిగిస్తుంది. లివర్ సిర్రోసిస్ రోగులలో కామెర్లు, గుండెల్లో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## 9000 కోట్లు విరాళంగా ఇచ్చిన రతన్ టాటానే రూ.15 కోట్లు లంచం డిమాండ్ చేశారట..



భారతదేశపు ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా అక్టోబర్ 9న ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో మరణించారు. రతన్ టాటా తన నిజాయితీ, నైతిక విలువల పట్ల అంకితభావానికి ప్రసిద్ధి చెందారు. అతను టాటా గ్రూప్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లాడు. తన జీవితంలో ఎప్పుడూ నైతికతకు ప్రాధాన్యత ఇచ్చాడు. ఆయన జీవితం కేవలం పారిశ్రామిక విజయానికే పరిమితం కాకుండా సమాజ, దేశ సంక్షేమానికి అంకితం చేశారు. అయితే రతన్ టాటాకు ఎదురైన ఓ సంఘటన గురించి తెలుసుకుందాం.రతన్ టాటా 2010లో ఎన్డీటీవీకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీని గురించి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఇంటర్వ్యూలో వ్యాపార ఒప్పందం కోసం మంత్రికి 15 కోట్లు ఇవ్వాలని పారిశ్రామికవేత్త సలహా ఇచ్చిన షాకింగ్ సంఘటనను ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలో టాటా గ్రూప్ విమానయాన రంగంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. మీకు విమానయాన సంస్థ కావాలంటే రూ.15 కోట్లు ఇవ్వండి అని సదరు వ్యక్తి చెప్పినట్లు రతన్ టాటా వెల్లడించారు. కానీ రతన్ టాటా ఈ సూచనను తిరస్కరించారట. అవినీతిని వ్యతిరేకించారు. అయితే ఆ ఇంటర్వ్యూలో మంత్రి, పారిశ్రామికవేత్త పేర్లను మాత్రం ఆయన వెల్లడించలేదు.అదే ఇంటర్వ్యూలో అవినీతిని అరికట్టడం గురించి అడిగినప్పుడు, రతన్ టాటా దీనికి మనం నిజాయితీగా ఉండటమే అని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా సన్మార్గంలో పయనించాలని ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. రతన్ టాటా తన జీవితంలో వ్యాపార విజయాన్ని సాధించడమే కాకుండా, సామాజిక సేవా రంగంలో తన సహకారంతో ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సృష్టించారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమం కోసం రూ.9,000 కోట్లకు పైగా విరాళాలు అందించారు. ఈ మొత్తం చాలా మంది పారిశ్రామికవేత్తల మొత్తం సంపద కంటే ఎక్కువ. ఇది వారికి వ్యాపారం కంటే సమాజ సేవే ముఖ్యమని చూపిస్తుంది. రతన్ టాటా మృతితో దేశం నిజమైన పారిశ్రామికవేత్త, సామాజిక కార్యకర్త, ఆదర్శ నేతను కోల్పోయింది. నిజాయితీ అతని ఉదాహరణ ఎల్లప్పుడూ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

## ఫైనల్‌లో సౌతాఫ్రికాపై న్యూజిలాండ్ ఘన విజయం..




మహిళల టీ20 క్రికెట్‌లో న్యూజిలాండ్ ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. సోఫీ డివైన్ సారథ్యంలోని న్యూజిలాండ్ తొలిసారి ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అక్టోబర్ 20 ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. దీంతో వారి 15 ఏళ్ల నిరీక్షణ కూడా ముగిసింది. అలాగే టీ20 లేదా వన్డేల్లో ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. దీనికి ముందు సీనియర్ పురుషుల లేదా మహిళల క్రికెట్‌లో న్యూజిలాండ్ జట్టు ఏ ప్రపంచకప్‌ను గెలుచుకోలేదు. వరుసగా రెండో ఏడాది ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా గుండె బద్దలైపోయింది.అక్టోబరు 20 ఆదివారం న్యూజిలాండ్ క్రికెట్‌కు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. దాదాపు 36 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలిసారిగా న్యూజిలాండ్ పురుషుల జట్టు భారత్‌లో టెస్ట్ మ్యాచ్‌లో విజయం సాధించింది. బెంగళూరు టెస్టులో టామ్ లాథమ్ జట్టు భారత్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీని తర్వాత దుబాయ్‌లో కివీ మహిళల జట్టు ప్రపంచ కప్ టైటిల్ కోసం తమ దేశం సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. అదే సమయంలో దక్షిణాఫ్రికా క్రికెట్ 4 నెలల వ్యవధిలో రెండోసారి ఫైనల్‌లో దారుణ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అంతకుముందు జూన్‌లో పురుషుల టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా ఫైనల్‌లో టీమిండియా చేతిలో ఓడిపోయింది.

ఏదీ ఏమైనా ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై 32 పరుగుల తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. కివీస్ టీ20 ప్రపంచకప్‌ను సాధించడం ఇదే తొలిసారి. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. ఇందులో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసింది. టాస్ ఓడిపోయిన న్యూజిలాండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 158 పరుగులు చేసింది. రెండో ఓవర్‌లోనే తొలి వికెట్ పడిపోవడంతో సుజీ బేట్స్, అమేలియా కర్‌లు ఇన్నింగ్స్‌ను చేజిక్కించుకున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..